# ప్రజాశక్తి

మంగళవారం 4 జూలై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా


## జల రవాణాకు పచ్చజెండా

### రాయపూడి-ఇబ్రహీంపట్నం మధ్య లాంచీలు

**ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి**

కృష్ణానదిలో లాంచీల ప్రయాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గుంటూరు జిల్లా రాయపూడి నుండి కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం వరకు లాంచీల నిర్వాహణకు జిల్లా ప్రజా పరిషత్ ఇటీవల నిర్వహించిన టెండర్లలో రూ.21.50 లక్షలతో అలపర్తి శ్రీరాం ప్రసాద్ అనే వ్యక్తి టెండరు కైవసం చేసుకున్నారు. ఈమేరకు త్వరలో లాంచీలను పునరుద్ధరిస్తామని శ్రీరాం ప్రసాద్ తెలిపారు. ఆరేళ్ల క్రితం తూర్పు గోదావరి జిల్లా కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదం తర్వాత నదుల్లో లాంచీల ప్రయాణాన్ని ప్రభుత్వం నిలిపి వేసింది. సుదీర్ఘకాలం అనంతరం తిరిగి గతనెలలో అనుమతించడంతో లాంచీల నిర్వహణను పర్యవేక్షిస్తున్న జిల్లా పరిషత్ ఇందుకు సంబంధించి టెండర్లు పిలిచింది. రాయపూడి నుంచి ఇబ్రహీంపట్నంకు రోడ్డు మార్గంలో అయితే 50 కిలో మీటర్ల దూరం ఉంది. జలరవాణ మార్గంలో అయితే ఐదు కిలో మీటర్ల దూరంలో వెళ్లే అవకాశం ఉంది. 20 నిమిషాల్లో రాయపూడి నుంచి ఇబ్రహీంపట్నం వెళ్లవచ్చునని నిర్వాహకులు చెబుతున్నారు. గతంలో లాంచీల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు రవాణా చేసేవారు. వివిధ రకాల ఉత్పత్తుల రవాణాతోపాటు పర్యాటకులను, సాధారణ ప్రయాణికులను కూడా లాంచీల్లో చేరవేయవేసేందుకు అవకాశం ఉంది. లాంచీల ద్వారా ప్రయాణంతో ప్రకృతి అందాలను కూడా వీక్షించవచ్చు. అయితే ఈ లాంచీలకు కొద్దికాలం మాత్రమే డిమాండ్ ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం మంగళగిరి మండలం కాజ నుంచి

ఏలూరు జిల్లా గుండుగొలను వరకు జాతీయ రహదారికి అనుసంధానంగా బైపాస్ నిర్మాణం జరుగుతోంది. ఇందులో భాగంగా తుళ్లూరు మండలం వెంకటపాలెం నుంచి విజయవాడకు సమీపంలోని గొల్లపూడి వరకు కృష్ణానదిపై వంతెన నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ప్రతి ఒక్కరూ రోడ్డు మార్గంలో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇందువల్ల లాంచీలకు కొద్ది కాలమే డిమాండ్ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రాజధాని అమరావతి ఏర్పడకముందు ఈ ప్రాంతంతో మూడు పంటలు పండేవి. వీటిల్లో పూలు, పండ్లు, కాయలు ఎక్కువగా ఉత్పత్తి జరిగేది. ఈనేపథ్యంలో వీటిని లాంచీల ద్వారా ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకు చేర్చేవారు. గత కొంత కాలంగా లాంచీలు లేకపోవడం, రాజధాని గ్రామాల్లో భూములన్నీ భూ సమీకరణలో సిఆర్‌డిఏ తీసుకోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు ఆగిపోయాయి. కృష్ణానదిలో జలరవాణాకు 100 ఏళ్ల చరిత్ర ఉందని, స్వాతంత్ర్యం రాక ముందు గతంలో నాటుపడవలు ఎక్కువగా వినియోగించే వారని, అప్పట్లో నదీ ఉధృతి అంతగా లేదని రాయపూడి వాసులు గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం నదీ ప్రవాహ ఉధృతిని బట్టి అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనల మేరకు లాంచీలను నడుపుతారు.

## అర్జీదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### కలెక్టర్ ఢిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** స్పందన కార్యక్రమంలో అర్జీదారులకు ప్రయాణ భారం పడకుండా మండల స్థాయిలోనే వీలైనంత మేరకు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, డిఆర్వో కె. మోహన్ కుమార్ లు అర్జీదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు వ్యయ ప్రయాసలు కోర్చి వారి సమస్యలు పరిష్కరించుకోడానికి స్పందన కార్యక్రమానికి వస్తారని, మరొకసారి కార్యక్రమానికి రానవసరం లేకుండా తక్షణ పరిష్కారానికి కషి చేయాలన్నారు. విభిన్న ప్రతిభా వంతుల సమస్యలను సంబంధిత శాఖ సహాయ సంచాలకులు పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల పరిధిలోనే స్థానిక సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయ స్థాయిలో నిర్వహించే క్యాంపులలో సమస్యలను పరిష్కరించుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. స్పందన కార్యక్రమంలో డీఆర్డీఏ పిడి కె. శ్రీనివాస్, డియంహెచ్వో డా. యం. సుహాసిని, డ్వామా పిడి జె. సునీత, గ్రామ వార్డు సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ కొడాలి అనురాధ, హౌసింగ్ పిడి రజిని కుమారి, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, డియం సివిల్ సప్లైస్ వెంకటేశ్వరులు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగమణమ్మ, మత్యశాఖ జేడి నాగరాజ ఉన్నారు.

# ఇటు జోరు వర్షం అటు పూల వర్షం

## సమరోత్సాహంతో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన యాత్ర

**ప్రజాశక్తి - యంత్రాంగం :** పోలవరం నిర్వాసితులు పోరు కేక మహా పాదయాత్ర సోమవారం సాయంత్రం 6 గంటలకు జోరు వర్షంలో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. విజయవాడ రూరల్ మండలం నున్న, గన్నవరం మండలం ముస్తాబాద సరిహద్దు మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన ఈ యాత్రకు విజయవాడ కండ్రిక వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. మహా పాదయాత్ర అక్కడి నుండి విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్‌కు చేరుకునే సమయంలో పాయకాపురం వద్ద జోరున వర్షం ప్రారంభమైంది అయినా పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర బందంలోని వారు తమ వద్ద ఉన్న గొడుగులు, రైన్ కోట్లు ధరించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా డాబా కొట్లు సెంటర్ వరకూ కొనసాగించారు. కండ్రిక నుండి ప్రకాష్ నగర్ సెంటర్, పాయకాపురం మీదుగా డాబా కొట్లు సెంటరు వరకు అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వందలాది మందితో యాత్ర క్రమశిక్షణాయుతంగా సాగింది. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగనీయకుండా రెండు లైన్లలో క్రమశిక్షణగా బృందం సభ్యులు నడిచారు. పాదయాత్ర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. శనివారం ఉదయం కృష్ణాజిల్లా నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం నుంచి ప్రారంభమైన యాత్ర గన్నవరం మండలం విఎన్.పురం, పురుషోత్తమపట్నం మీదుగా మధ్నాహ్నానికి ముస్తాబాదకు చేరుకుంది. ముస్తాబాద్లో తీన్మార్ వాయిద్యాలతో యాత్ర బందానికి ఎదురేగి ఘన స్వాగతం పలికారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

ఎన్‌టిఆర్ జిల్లాలోకి మహాపాదయాత్రను తోడ్కొని వస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, డివి.కృష్ణ తదితరులు

### నేడు యాత్ర ముగింపు - బహిరంగ సభ

#### హాజరుకానున్న పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు

ఈ మహాపాదయాత్ర మంగళవారం ఉదయం 9 గంటలకు విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటరు నుండి ప్రారంభవుతుంది. సింగ్‌నగర్ ఫ్లైవోవర్, ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సెంటరు మీదుగా అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్ వద్దకు చేరుతుంది. అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభతో మహా పాదయాత్ర ముగుస్తుంది. ఈసభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

డాబా కొట్లు సెంటరులో వర్షంలోనే జరిగిన బహిరంగ సభలో వి.శ్రీనివాసరావు, బాబూరావు, డి.వి.కృష్ణ కాశీనాథ్ తదితరులు

## జిజిహెచ్‌లో తల్లీ బిడ్డ మృతి

### - వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మరణించారని బంధువులు, మహిళా సంఘాల నిరసన

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నగరంలోని పాత ప్రభుత్వాస్పతిలో చికిత్స పొందుతూ తల్లీ బిడ్డ మృతి చెందారు. ఏలూరుకు చెందిన గర్భిణి తేజస్విని డెలివరీ నిమిత్తం ఆదివారం రాత్రి నగరంలోని పాత ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. ఆమెను ఆస్పత్రిలో చేర్చుకునే సమయంలో కొంత ఆలస్యమైంది. దీంతో బంధువులు నిలతీయడంతో గర్భిణిని అడ్మిట్ చేసుకుని చికిత్స చేశారు. ఆమెకు ఆపరేషన్ చేసి బిడ్డను బయటకు తీసే క్రమంలో బిడ్డ మృతి చెందింది. సోమవారం ఉదయం తల్లి కూడా మృతి చెందింది. దీంతో ఆగ్రహించిన బంధువులు ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లీ బిడ్డ మృతి చెందారని ఆందోళన నిర్వహించారు. ఈ ఘటనపై విచారించి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని కోరుతూ ఆస్పత్రి వద్ద నిరసనకు దిగారు. గర్భిణి బంధువులు సింగ్, సురేష్ మాట్లాడుతూ రాత్రి సమయంలో డెలివరీ కోసం వచ్చినపుడు వైద్యులు సకాలంలో స్పందించలేదని, అడ్మిట్ చేసుకునేందుకు ఎక్కువ సమయం తీసుకున్నారని, వైద్యులు ఆలస్యంగా వైద్యం చేయడం వల్ల తల్లీ బిడ్డ మరణించారని ఆరోపించారు.

#### ప్రభుత్వాసుపత్రి వద్ద నిరసన

ఈ ఘటనపై పలు మహిళా, విద్యార్థి సంఘాలు పాత ప్రభుత్వాస్పత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లీ బిడ్డ మృతి చెందారని, విధుల్లో ఉన్న వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆస్పత్రి వద్ద వద్ద బంధువులతోపాటు ప్రగతిశీల మహిళా సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్య, ఐద్వా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో పిఒడబ్ల్యు నగర కార్యదర్శి కె.దుర్గ, రాష్ట్ర కార్యదర్శి పి.పద్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎ.రవిచంద్ర, ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెమలి వేణుగోపాలస్వామి కల్యాణం

**ప్రజాశక్తి-గంపలగూడెం:** గురు పౌర్ణమిని పురస్కరించుకొని నెమలి ఆలయ, మండల ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నెమలి శ్రీ వేణుగోపాలస్వామి వారి కల్యాణం వైభవంగా జరిగింది. స్థానిక కొల్లా రమనాథం మిల్లు ఆవరణలో ఆరు గంటల నుండి ప్రారంభమైన కల్యాణం ఎనిమిది గంటలకు ముగిసింది. సత్యభామ, రుక్మిణి సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రాజగోపాల్ ఆచార్యులు, స్థానిక అర్చకులు దేవయాన శ్రీధరా ఆచార్యులు నిర్వహించారు. 150 మంది దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు. ఆలయ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ కావూరి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## విరాళాల సేకరణ

**ప్రజాశక్తి-నందిగామ:** పోలవరం పోరుకేక పాదయాత్ర బందానికి సంఘీభావంగా సిపిఎం నందిగామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం

సాయంత్రం నందిగామ గాంధీ సెంటర్ నుండి మెయిన్ బజార్ వరకు వాసవి మార్కెట్, రదం బజార్ తదితర ఏరియాలలో విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ పట్టణ కార్యదర్శి గోపాల్, సయ్యద్ ఖాసిం, రవిశేఖర్, శ్రీనివాసరావు, ఎవి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా అందజేత

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పేదలకు సంక్షేమాన్ని అందించే క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదని, వైఎస్సార్ బీమా అమల్లో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డు రజక బజారుకు చెందిన తుమ్మడపు వెంకటేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.5 లక్షల వైయస్సార్ బీమా చెక్కును కుటుంబ సభ్యులకు ఉదయభాను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి ముక్తేశ్వరరావు, సిద్దేపల్లి శ్రీను, షేక్ సైదులు, యడవల్లి సతీష్, గొల్లపూడి గోపాలకష్ణ, నక్క పవన్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తినపాడులో సౌమ్య పర్యటన

**ప్రజాశక్తి-కంచికచర్ల:** భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మండల పరిధిలోని బత్తినపాడు గ్రామంలో పర్యటించారు. టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోను ఇంటింటికీ తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు సురేష్, చిలంకూరి మోహన్ రావు, గుత్తా రత్నం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తినపాడు గ్రామంలో 15 కుటుంబాలకు చెందిన సౌమ్య సమక్షంలో వైసిపిని వీడి టిడిపిలో చేరారు.

## 28 వాటర్ ట్యాంకర్లు అందజేత

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, నందిగామ మండలాల్లోని 28 గ్రామాల తాగునీటి అవసరార్థం 28 వాటర్ ట్యాంకర్లను ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) సహకారంతో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు గ్రామాలలో వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి ట్యాంకర్లను అందజేసిన ఎంపీ కేసినేని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

## యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

**ప్రజాశక్తి-గంపలగూడెం:** యుటిఎఫ్ నాయకులు సోమవారం మండలంలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు బృందాలుగా మండలంలోని పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా తొలిరోజు 100కు పైగా సభ్యత్వాలను నమోదు చేసినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు చల్లపల్లి రమేష్, కుంభగిరి మోహన్‌రావు, పి కృష్ణయ్య, పి ఏడుకొండలు, కోట శ్రీనివాసరావు, కోట రాధాకష్ణ, డి అపర్ణ, సుధాకర్, వసంతరావు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ భవనం ప్రారంభం

**ప్రజాశక్తి-వీరులపాడు:** మండలంలోని వెల్లంకి గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు సోమవారం ప్రారంభించారు. భవన నిర్మాణానికి నాలుగు సెంట్లు స్థలాన్ని అప్పన పుల్లయ్య జ్ఞాపకార్థం విరాళంగా ఇచ్చిన ఆయన సతీమణి సీతారావమ్మ, కుమారులు సాంబశివరావు, కృష్ణ, ఆంజనేయులును ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, వైస్ ఎంపీపీ

ఆదాం, గ్రామ సర్పంచ్ షేక్ హుస్సేన్ బి, పిఎసిఎస్ చైర్మన్ తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ వేమిరెడ్డి కోటేశ్వరి, వేమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, తోట హరీష్ తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని జయంతిపురం గ్రామంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.50 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, గ్రామ సర్పంచ్ లాహోరి నరసింహారావు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఎస్‌టి విభాగం అధ్యక్షులు బాద్దు నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, రోజారావు, నారికేళ్ల నాగభూషణం పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : రక్షణనిధి

**ప్రజాశక్తి-గంపలగూడెం:** ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని తిరువూరు ఎమ్మెల్యే కుక్కిలిగడ్డ రక్షణ నిధి పేర్కొన్నారు. గత మూడు రోజులుగా మండలంలోని వినగడప గ్రామంలో

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ వినగడప గ్రామంలో దాదాపు 19 కోట్ల పైగా వివిధ సంక్షేమ పథకాలు అభివృద్ధికై ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కె శామ్యూల్, సర్పంచ్ చిమట ఉమాదేవి, ఎంపీటీసీ పగడాల పద్మ, ఉప సర్పంచ్ ఎం నాగమల్లేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ పెమ్మి రాజు ఆంజనేయులు పాల్గొన్నారు.

# సమాజంపై ఉపాధ్యాయుని పాత్ర ఎనలేనిది

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** సమాజంలో ఉపాధ్యాయుని స్థానం విశిష్టమైనదని, గురువు స్థానాన్ని గౌరవించడానికి గురుపౌర్ణమి జరుపుతున్నామని మచిలీపట్నం ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు నందనవనం వెంకట కృష్ణారావు అన్నారు. గురుపౌర్ణమి రోజును పురస్కరించుకుని సోమవారం ఆయన విద్యార్థులకు వివిధ నైపుణ్యాలపై ప్రసంగించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, జవాబులు రాబడుతూ ఆయన చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. పలు ఇంగ్లీషు, తెలుగు, గణిత గేయాలతో ఆయన విద్యార్థులకు వివిధ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. వెంకట కష్ణారావును ఉపాధ్యాయులు సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే జలజ, స్టాఫ్ సెక్రటరీ ముక్కా

సత్యనారాయణ, పి.డి వెంకటరమణ, సుమలత, పొడుగు శ్రీనివాసరావు, ప్రభుదాస్, రాము నాయక్, బాబూప్రసాద్, నాగరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 10, 11 తేదీల్లో ఐసిడిఎస్ పరిరక్షణకు మహాధర్నా

**ప్రజాశక్తి-తిరువూరు:** ఐసిడిఎస్ పరిరక్షణ కోసం ఈ నెల 10, 11 తేదీలలో విజయవాడలో సిఐటియు అధ్వర్యంలో జరగనున్న మహాధర్నా వాల్‌పోస్టర్లను తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కమిటీ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐసిడిఎస్‌కు బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ముఖ్యమంత్రి హామీప్రకారం అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు, గ్రాడ్యూటీ అమలు చేసి ఇవ్వాలని, అలాగే రిటైర్మెంట్ అయిన అంగన్వాడి వర్కర్స్‌కు రూ.5 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ ధర్నా జరుగుతున్నట్లు తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు ఈ ధర్నాను పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ కార్యదర్శి నాగమణి, సెక్టార్ యూనియన్ నాయకులు శ్రీలక్ష్మి, తిరువూరు ప్రాజెక్టు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును తరలించండి : సిపిఐ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని ముక్త్యాల రోడ్డు విలియంపేట సమీపంలో గల మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను సిపిఐ బృందం సోమవారం పరిశీలించింది. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని, డంపింగ్ యార్డ్‌లో చెత్తా చెదారాన్ని తగలబెట్టడం వల్ల వాహనదారులు, స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డులను తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కౌన్సిల్ జనరల్ కార్యదర్శి దోనెపూడి శంకర్, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, పోతుపాక వెంకటేశ్వర్లు, మాశెట్టి రమేష్, భోగ్యం నాగులు, రాణి, మెటికల శ్రీనివాసరావు, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌ల దినోత్సవం

**ప్రజాశక్తి-మైలవరం:** మెకానిక్‌ల దినోత్సవాన్ని, గురుపౌర్ణమిని నవ్యాంధ్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా ఆడహక్ కమిటీ ప్రెసిడెంట్ సైదులు (మేస్త్రి) 20 మండలాల ప్రెసిడెంట్ సత్తార్ (మేస్త్రి) టౌన్ ప్రెసిడెంట్ రవి (మేస్త్రి) ఆధ్వర్యంలో కేకును కట్ చేశారు. అనంతరం గ్రామంలో మోటారు బైకులతో ర్యాలీ నిర్వహించారు.

## క్రైస్తవుల శాంతి ర్యాలీ

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** మణిపూర్ రాష్ట్ర క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఇబ్రహీంపట్నం మండల పాస్టర్స్ ఫెలోషిప్ రెవ.ఎన్ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఫెర్రీ నుంచి ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతి ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బందెల దయానంద్ పాల్గొన్నారు. అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

## ఎజిపిగా అర్జున్ నియామకం

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ 16వ అదనపు కృష్ణాజిల్లా న్యాయస్థానం అడిషనల్ గవర్నమెంట్ (ఎజిపి)గా ప్రముఖ న్యాయవాది దర్శి అర్జున్‌ను ప్రభుత్వం నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎజిపిగా తన

నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్‌లకు అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు. పేదలైన కక్షిదారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించనున్నట్లు ఎజిపి తెలిపారు.

## న్యాయవాదుల విధులు బహిష్కరణ

**ప్రజాశక్తి-నందిగామ:** గుడివాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.శ్రీనివాసులుపై గుడివాడ టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు నిరసనగా సోమవారం నందిగామ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ బి భాస్కరరావు, కార్యదర్శి పి ప్రకాష్, కన్నెకంటి జీవరత్నం, మన్యం నారాయణరావు, షేక్ కరీముల్లా, రామకృష్ణ పాల్గొన్నారు.

# చట్టపరిధిలో న్యాయం చేస్తాం : ఎస్‌పి

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** ఫిర్యాదులపై సత్వరమే విచారణ జరిపి చట్టపరిధిలో పరిష్కారం అందిస్తామని జిల్లా ఎస్పీ పి. జాషువా తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్పందనకు సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి ఎస్పీ స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య ఏదైనా చట్ట పరిధిలో పూర్తిస్థాయి విచారణ జరిపి, పరిష్కారం అందించడానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళల సిద్ధంగా ఉందన్నారు. సమస్యలు పట్ల దిగులు చెందకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడారు. సానుకూలంగా స్పందించి, నిర్ణీత సమయం లోపల చట్ట పరిధిలో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.

**స్పందనలోని కొన్ని ఫిర్యాదులు :** విజయవాడలో నివాసం ఉంటున్న పెడన మండలం సేరివత్తర్లపల్లి గ్రామానికి చెందిన చీలి సుందరికు స్వగ్రామంలో ఇంటితో సహా స్థలం ఉంది. సదరు ఇంటిలో ఆమెకి కుమార్తె జీ సుశీల పిల్లలతో నివాసం ఉంటుందని తెలిపింది. స్థలము ఆక్రమించాలనే దురుద్దేశంతో చింతల రాజ్యలక్ష్మి ప్రయత్నం చేస్తుందని, మచిలీపట్నం సివిల్ కోర్టులో ఫాల్స్ కేసు నమోదు చేసిందని, కొంతమంది సహాయంతో స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొంది. న్యాయం చేయాలని ఎస్పీని కోరింది. అలాగే కత్తివెన్ను మండలం గుడిదిబ్బ దళితవాడ గ్రామానికి చెందిన సబ్బితి లక్ష్మీకాంతంకు 30 ఏళ్ళ క్రితం వివాహమైంది. ముగ్గురు సంతానం కలిగారు. పెళ్లి సమయంలో ఒక ఎకరం కట్నంగా ఇచ్చామని, అదనపు కట్నం తేవాలని మానసికంగా, శారీరకంగా

సమస్యలు వింటున్న ఎస్‌పి జాషువా

ఇబ్బందులకు గురి చేస్తున్నాడని న్యాయం చేయాలని కోరింది. కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చెందిన వేముల కీర్తికి 2013లో మచిలీపట్నం బలరాముని పేటకు చెందిన కార్తీక్ తో వివాహం అయింది. ఇద్దరు మగ పిల్లలు సంతానం కలిగిన తరువాత భర్త తన కుటుంబ సభ్యులతో కలిసి అధిక కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది.

## విద్యార్థులకు పెద్దబాలశిక్ష పంపిణీ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక సంతరోడ్డులోని సాయి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పెద్ద బాలశిక్షలు, టేబుల్ బుక్స్ పంపిణీ చేశారు. ఇంజనీరింగ్ కాలేజ్ సూపర్నెంట్ గద్దె సోమరాజు ఆయన తల్లి దండ్రులు సర్వారాయుడు, సావిత్రి జ్ఞాపకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నవీన్, ప్రిన్సిపాల్ సింగంశెట్టి ఆదినారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండంలోని మంటాడ, రెడ్డిపాలెంలలో 85 లక్షల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మానాలకు గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నేరుగా లక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభం రాంబాబు, మండల దేవస్థానం కమిటీ సభ్యులు దారం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు పొలాలు మైనార్టీ సంస్థలకే చెందాలని వినతి

**ప్రజాశక్తి-పమిడిముక్కల:** పమిడిముక్కల మండలం లోని పట్టేలంక గ్రామానికి ముస్లిం వక్ఫ్ బోర్డ్ పొలాలు వారికే చెందాలని స్పందన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జంపన శ్రీనివాస్ గౌడ్ సోమవారం మచిలీపట్నంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన 17 ఎకరాల వక్ష భూములు రైతులు పండించుకుంటున్నారని, అది ముస్లిం మైనార్టీ సంస్థలకే చెందాలని కోరారు.

## అంగన్వాడీని వేధించిన వారిని అరెస్టు చేయాలని నిరసన

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** అంగన్‌వాడీ అన్న పూర్ణమ్మను నిందించిన వ్యక్తులను అరెస్టు చేయాలని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట అంగన్‌వాడి సిబ్బంది సోమవారం బైఠాయించారు. ఈ విషయమై అంగనవాడి యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏ. రమాదేవి మాట్లాడుతూ మండలంలోని గురువిందగుంట గ్రామ అంగనవాడి కేంద్రంలో అవకతవకలు జరిగాయని అబూత కల్పనలతో గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, ఎంపీటీసీ మరో ఇద్దరు అనేక రకాలుగా వేధిస్తున్నారని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు పట్టించుకోక పోవడంతో దారుణమన్నారు. ఇప్పటికైనా పోలీసులు విచారించి అంగనవాడి కార్యకర్తకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా అంగనవాడి

అన్నపూర్ణను వేధించిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి రవి, ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి, మరో ఉపాధ్యక్షుడు గంగాధర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ముగిసిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

**ప్రజాశక్తి-పెదపారుపూడి :** పెదపారుపూడి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీరా కిషోర్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన జరుగుతున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం సోమవారం ముగిసిందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నాగనబోయిన గాంధీ, కార్యదర్శిగా మేడేపల్లి రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్ల మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# 'జగనన్న సురక్ష'లో ధృవపత్రాలు అందజేత

చల్లపల్లిలో...

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకం లబ్ధిదారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంపీపీ కొడాలి సురేష్ అన్నారు. మండలంలోని గుడ్లవల్లేరు 2 సచివాలయం వద్ద, అంగలూరు పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో గల లబ్ధిదారులకు వారి వారి సమస్యలను గుర్తించి వారికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి లక్ష్మీ దుర్గ, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రహిమాన్ మస్తానా, ఇఓపిఆర్డి దిలీప్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కనకదుర్గ, ఎంపీటీసీ సభ్యులు శీరం రాధాకష్ణ వేణి, పెనుమాల పూర్ణ కవిత, పంచాయితీ కార్యదర్శి ఎ జేఎల్ నరసింహారావు, అంగలూరు కార్యక్రమంలో సర్పంచ్ మేడేపల్లి రవికుమార్ పిఎసిఎస్ అధ్యక్షులు దుగ్గిరాల శేషుబాబు, ఉప సర్పంచ్ టి సురేష్, పంచాయతీ కార్యదర్శి వి ఎలీషా రావు, సచివాలయ, పంచాయితీ, రెవెన్యూ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వ పాలన సాగుతుందని వైఎస్‌ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. సోమవారం స్థానిక 19వ వార్డులోని సచివాలయా పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ మురళీకష్ణ పాల్గొని దరఖాస్తుదారులకు 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన దుక్కిపాటి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రజలు ఎవరి దగ్గరికి వెళ్లి అడగాల్సిన అవసరం లేకుండానే, వారి ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. సచివాలయాల కన్వీనర్లు వార్డు నాయకులు గణపతి సుర్జం, పల్లపోతు శ్రీనివాస్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

**ప్రజాశక్తి-మొవ్వ :** మొవ్వ మండలం కోసూరు గ్రామానికి చెందిన బుర్రే కస్తూరి (65) మహిళ ఆర్టిసి బస్సు డీకొన్న ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. కూరగాయల వ్యాపారం చేసే మృతురాలు కూరగాయలు కొనేందుకు కూచిపూడి రైతు బజార్ కి వచ్చి తిరిగి వెళ్ళేందుకు బస్టాండులో ఉండగా ఆర్టీసీ బస్సు వెనకనుంచి ఢీకొంది. ప్రమాదంలో కస్తూరికి తలకి కాళ్ళకి బలమైన రక్త గాయాలు అవటంతో ఘటనా స్థలంలోనే మతి చెందింది. సమీప బందువు కుమారుడు వరసయ్యే బుర్రె సుబ్బా రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కూచిపూడి ఎస్సై డి సందీప్ పంచనామా అనంతరం మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఆయిల్ ఇంజన్ దొంగల అరెస్టు

**ప్రజాశక్తి-కోడూరు :** వ్యసనాలకు బానిసలై, విలాసజీవితాలకు అల్నవాటుపడిన ఆరుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి చేస్తున్న దొంగతనాలను ఎట్టకేలకు కోడూరు పోలీస్ యంత్రాంగం అడ్డుకట్టవేసింది. గత కొన్నినెలలుగా గుట్టు చప్పుడు లేకుండా నివాస గహాల వద్ద విద్యుత్ మోటర్లు, పొలాల వద్ద ఆయిల్ ఇంజన్లు పలు వస్తువులను దొంగలించి అమ్ముకుని విల్లాసంగా గడుపుతూఉన్న, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగ లాగితే డోంక కదిలినట్లు ముఠా చేస్తున్నా దొంగ తాలను పోలీసులు బట్టబయలు చేశారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డిఎస్పి మురళీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆరుగురు యువకులు వ్యసనాలకు బానిసలై గహాల వద్ద గాని పంట పొలాల్లో పంటలను గాని ఇంజిన్ మోటార్లను దొంగిలిస్తూఉండేవారన్నారు. వీరు ఇప్పటి వరకు దొంగిలించి 11మోటర్లు,1ఆయిల్ ఇంజన్లు, ఆటో టైర్లు, వాహనాలలో టేప్ రికార్డులు వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నామని, వీటి ఖరీదు సుమారు 75000 ఉంటుందన్నారు. వీరి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. దొంగలను పట్టుకుని కేసు సేధించిన స్థానిక ఎస్సై రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి మురళీధర్, సీఐ, జి.శ్రీనివాస్ లు ప్రత్యేకంగా అభినందించారు.

## చెత్త సేకరణ కేంద్రాన్ని తొలగించాలని ఫిర్యాదు

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక వాసవి చౌక్ వద్ద గల ఆర్యవైశ్య కళ్యాణ మందిరం పక్కన ఏర్పాటు చేస్తున్న చెత్త సేకరణ కేంద్రాన్ని తొలగించాలని విజ్ఞప్తి చేస్తూ గుడివాడ పట్టణ వైశ్య సంఘం నాయకులు గోకవరపు సునీల్ సోమవారం మచిలీపట్నంలోని కలెక్టర్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్యవైశ్య కళ్యాణమందిరాన్ని అనుకొని, పార్కు సచివాలయం ఉన్న చోట, వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో చెత్త సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమంది ఇబ్బందులు పడాల్సి వస్తుం దని, తమ మనోభావాలు, ప్రజల ఇబ్బందులను గుర్తించి చెత్త సేకరణ కేంద్రాన్ని తొలగించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో 'పోరుకేక'కు ఘన స్వాగతం

# ఇటు జోరు వర్షం... అటు పూల వర్షం...

## సమరోత్సాహంతో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన యాత్ర

**ప్రజాశక్తి - విజయవాడ, అజిత్ సింగ్‌నగర్**

పోలవరం నిర్వాసితులు పోరు కేక మహా పాదయాత్ర సోమవారం సాయంత్రం 6 గంటలకు జోరు వర్షంలో ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. విజయవాడ రూరల్ మండలం నున్న, గన్నవరం మండలం ముస్తాబాద సరిహద్దు మీదుగా ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన ఈ యాత్రకు విజయవాడ కండ్రిక వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. మహా పాదయాత్ర అక్కడి నుండి విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటర్‌కు చేరుకునే సమయంలో పాయకాపురం వద్ద జోరున వర్షం ప్రారంభమైంది అయినా పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర బందంలోని వారు తమ వద్ద ఉన్న గొడుగులు, రైన్ కోట్లు ధరించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా డాబా కొట్లు సెంటర్ వరకూ కొనసాగించారు. "జిందాబాద్ సిపిఎం...జిందాబాద్ సిపిఎం...మహా పాదయాత్రకు స్వాగతం..." అంటూ యాత్ర పొడవునా నినాదాలు చేశారు. కండ్రిక నుండి ప్రకాష్ నగర్ సెంటర్, పాయకాపురం మీదుగా డాబా కొట్లు సెంటరు వరకు అడుగడుగునా పూలవర్షం కురిపించారు. వందలాది మందితో యాత్ర క్రమశిక్షణాయుతంగా సాగింది. ఎక్కడా ట్రాఫిక్‌కు అంతరాయం కలగనీయకుండా రెండు లైన్లలో క్రమశిక్షణగా బృందం సభ్యులు నడిచారు. పాదయాత్ర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. నగరంలోని పార్టీ శ్రేణులతోపాటు సిఐటియు, ఐద్వా, ముఠా కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, హమాలీ, ఆటో వర్కర్స్ యూనియన్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, కెవిపిఎస్, ప్రజానాట్యమండలి తదితర ఉద్యోగ కార్మిక సంఘాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రకు పెద్దఎత్తున ఎదురేగి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. యాత్రకు నేతృత్వం వహిస్తున్న వి.శ్రీనివాసరావుకు పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు చేపట్టిన ఈ యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై,వెంకటేశ్వరరావు (వైవి), సిహెచ్.బాబూరావు, మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు స్వాగతం పలికారు. తెలుగు రైతు గన్నవరం నియోజకవర్గ అధ్యక్షుడు గుంటక సుబ్బారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్యం రాజు మద్దతు తెలిపారు. యాత్రలో పాల్గొన్న వారికి చిరు ఆదిత్యం ఇచ్చారు. యాత్రకు ఘన స్వాగతం పలికిన వారిలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు ఉన్నారు. అనంతరం డాబా కొట్లు సెంటరులో బహిరంగ సభ జరిగింది.

### నేడు యాత్ర ముగింపు - బహిరంగ సభ
### హాజరుకానున్న బి.వి.రాఘవులు

ఈ మహాపాదయాత్ర మంగళవారం ఉదయం 9 గంటలకు విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ డాబా కొట్లు సెంటరు నుండి ప్రారంభవుతుంది. సింగ్‌నగర్ ఫ్లైవోవర్, ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ సెంటరు మీదుగా అలంకార్ సెంటరులోని ధర్నా చౌక్ వద్దకు చేరుతుంది. అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభతో మహా పాదయాత్ర ముగుస్తుంది. ఈసభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

## కృష్ణాజిల్లాలో 60 కిలోమీటర్ల మేర యాత్ర

**ప్రజాశక్తి-గన్నవరం:** పోలవరం మహాపాదయాత్ర కష్ణాజిల్లాలోని గన్నవరం నియోజకవర్గంలో మూడు రోజుల పాటు 60 కిలో మీటర్లు సాగింది. ప్రతి గ్రామంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, టిడిపి, వైసిపి నాయకులు యాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. బాపులపాడు మండలం బొమ్ములూరులో యాత్ర ప్రవేశించింది. అప్పటికి ఎండ తీవ్రత 38 డిగ్రీ ఉంది. మండుటెండలో వడగాలులు వీచాయి. తారురోడ్డు నిప్పులు సెగలు కక్కింది. అయినా లెక్కచేయకుండా యాత్ర ముందుకు సాగింది. గ్రామ గ్రామాన పేదలు, రైతులు, కూలీలు యాత్రపై పూల వర్షం కురిపించారు. నిర్వాసితులు పోరాటానికి తమ మద్దతు ప్రక దించారు. హనుమాన్ జంక్షన్లో ఒక రాత్రి ఉండి తర్వాత బయలు దేరిన యాత్రకు వీరవల్లి ముఖద్వారం వద్ద తెలుగు రైతులు, గ్రామంలోని సచివాలయం సెంటర్లో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు స్వాగతం చెప్పారు. అనంతరం ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో వైసిపి నాయకులు, రైతు నాయకులు, గ్రామ పెద్దలు పూలతో స్వాగతం పలికారు. యాత్ర బందానికి మజ్జిగ, మంచినీరు అందించి తమ అభిమానం చాటుకున్నారు. ఆదివాసీలు చేసిన రే లా పాటకు చేసిన నత్యాలు అందరిలో ఆనందాన్ని నింపాయి. సిపిఎం నేతలు వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు, వి.వెంకటేశ్వర్లు గిరిజనులతో కలిసి నత్యం చేశారు. కోడూరుపాడు పంచాయతీలోని ఉమామహేశ్వరపురం, ఉంగుటూరు మండలంలోని పెద ఆవుటపల్లిలో యాత్రకు మహిళలు స్వాగతం పలికారు. తమకు ఇళ్ల స్థలాలు ఇ ప్పించిన ఘనత సిపిఎందే అని వారు నేతల దష్టికి తెచ్చారు. అందుకే తాము ఎర్రజెండాతో ఉంటున్నామని తెలిపారు. యాత్రలోని వారికి మజ్జిగ అందించారు. ఆత్కూరులో అన్నే రామారావు విగ్రహానికి సిపిఎం రాష్ట్ర నేత వి. శ్రీనివాసరావు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఉంగుటూరు మండలంలోని గ్రామాల్లో యాత్రకు విశేష ఆదరణ లభించింది. గన్నవరం మండలంలో గన్నవరం, విఎవ్వరం, పురుషోత్తపట్నం, ముసాబాద్ గ్రామాల్లో యాత్ర సాగింది. ముస్తాబాదలో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంతో ఆదరాభిమానాలు చూపాయి. మర్రి చెట్టు సెంటర్లో గిరిజనులు చేసిన నత్యాలు అందరిలో నూతనోత్సాహిన్ని నింపాయి. గ్రామంలోని యువకులు, మహిళలు వారితో కలసి నత్యాలు చేయడం విశేషం. 60 కిలో మీటర్లు సాగిన యాత్రకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన మూడు మండల పార్టీల నాయకులకు యాత్ర బందం ధన్యవాదాలు తెలిపింది. మూడు రోజులూ సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు యాత్రలో నడిచారు. పార్టీ నాయకులు కూడా పట్టుదలతో ముందుకు సాగారు. గన్నవరం, హనుమాన్ జంక్షన్లో సభల నిర్వాహణకు సహకరించిన పతి ఒక్కరికీ పార్టీ కష్ణాజిల్లా కమిటీ తరపున నరసింహారావు ధన్యవాదాలు చెప్పారు.

### పాదయాత్రకు దాసరి రామ్‌చంద్ రూ.5 వేల విరాళం

**ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి:** పోలవరం పోరు కేక మహా పాదయాత్ర విజయవాడకు చేరుకుంది. సోమవారం సాయంత్రం విజయవాడలోకి ప్రవేశించింది. సిపిఎం నేతలు, కార్యకర్తలు, మహిళలు

ఘన స్వాగతం పలికారు. ప్రజాశక్తి మాజీ విలేకరీ దాసరి కామేశ్వరరావు తనయుడు పదో తరగతి చదువుతున్న దాసరి రామ్‌చంద్‌శ్రీ ఈశ్వర్ పాదయాత్రకు మద్దతు తెలుపుతూ తన వంతుగా రూ.5వేల విరాళాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా రామ్‌చంద్‌ను ఆయన అభినందించారు.

## మోడీని సాగనంపాలి : వి.శ్రీనివాసరావు

కాశీనాథ్

శ్రీదేవి

**ప్రజాశక్తి-విజయవాడ :** రాష్ట్రానికి అన్ని రకాలుగా ద్రోహం చేయడమే గాక, బహుళార్ధక ప్రాజెక్టు పోలవరం నిర్వాసితులను గాలికొదిలేసిన మోడీ లాంటి ప్రధానిని ఇంటికి సాగనంపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్ర సోమవారం రాత్రి విజయవాడకు చేరుకున్న సందర్భంగా సింగ్‌నగర్ డాబాకొట్ల సెంటరులో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ సరైన వసతులు లేక పోలవరం నిర్వాసితుల కాలనీలు నరక కూపాలుగా తయారవ్వడమే గాక, లక్షలాది మందికి నిలువ నీడ లేక అవస్థలు పడుతుంటే వారి గురించి కనీసంగా కూడా పట్టించుకోకుండా, వేల కోట్ల మేర పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టర్ల జేబులు నింపడానికి మోడీ, జగన్ శ్రద్ధ చూపుతుండటం శోచనీయమన్నారు. ఈ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు బి కిరణ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, మంతెన సీతారాం, వి వెంకటేశ్వర్లు, సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ధనలక్ష్మీ, నిర్వాసితుల ప్రాంత నాయకులు నాగమణి, వాణిశ్రీ, టి రామలక్ష్మణ, ఎల్ రాంబాబు,

కళాకారుల ప్రదర్శన

ఏలూరు నాయకులు ఎ రవి, విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు పాల్గొన్నారు. ముందుగా పోలవరం పొలికేక పాటకు పిఎన్ఎం దళం, పాదయాత్ర బృందం ప్రదర్శించిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది.

## ఉత్సాహంగా మహా పాదయాత్ర



తెలుగు రైతు నేతల సంఘీభావం

**ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి, గన్నవరం**

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతత్వంలో 14 రోజులుగా సాగుతున్న పోలవరం నిర్వాసితుల పోరుకేక మహాపాదయాత్ర కృష్ణాజిల్లా గన్నవరంలో సోమవారం ప్రారంభమైంది. పది కిలోమీటర్ల పొడవున ఉత్సాహంగా ముందుకు సాగింది. పురుషోత్తమపట్నం, విఎన్ పురం మీదుగా సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ముస్తాబాదకు చేరుకుంది. సిపిఎం ముస్తాబాద 1, 2, మహిళా శాఖల కార్యదర్శులు, సభ్యులతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మారెడ్డి రాజశేఖరరెడ్డి యాత్రకు ఘన స్వాగతం పలికారు. తీన్మార్ డప్పులతో సందడి చేశారు. అనంతరం ముస్తాబాద సెంటర్లో రేలా రేలా పాటకు గిరిజనులతో కలిసి వి శ్రీనివాసరావు నత్యం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి వి.శ్రీనివాసరావు, సిపిఎం కృష్ణా, రంపచోడవరం జిల్లా కార్యాదర్శులు వై.నరసింహారావు. కిరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరుల స్తూపం వద్ద సిపిఎం జెండాను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు అమర వీరులకు నివాళులర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.రఘు, కళ్లం వెంకటేశ్వరరావు, టీవీ లక్ష్మణస్వామి, విజయవాడ నగర నాయకులు డి.విష్ణు, సిఐటియు రాష్ట్ర నాయకులు ముజఫర్ అహ్మద్, కెఆర్‌కె మూర్తి తదితరులు పాల్గొన్నారు. ముస్తాబాదలో యాత్రకు స్వాగతం పలికిన వారిలో కె.ఏసుదాసు, కె రాంబాబు, కోటయ్య, నాగరాజు, నాగలక్ష్మి, దాసి బాబూరావు, పార్టీ సూరంపల్లి నాయకులు మల్లంపాటి సీతారామయ్య, సోమిశెట్టి శ్రీనివాసరావు, రమేష్, చను పల్లివారిగూడెం నాయకులు బెజవాడ తాతబ్బాయి తదితరులు ఉన్నారు.

పాదయాత్రకు సంఘీభావంగా విరాళాలు

వర్షం వస్తున్నా ఆగని అడుగు...

కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ...

చెట్ల కింద సేద తీరుతున్న పోలవరం నిర్వాసితులు, నాయకులు

# సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా

ధర్నా చేస్తున్న ఉద్యోగులు

**ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) :**పిఏసిఎస్‌లలో రైతులను మాత్రమే భాగస్వాములను చేయాలని ,రైతుభరోసా కేంద్రాలను పిఏసిఎస్ లలో విలీనం చేస్తూ చేసిన చట్ట సవరణలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి సి సి బి ఎ, రాష్ట్ర ప్రధాన కార్రచర్శి కె వి ఎస్ రవికుమార్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్స్ సాధన కోసం ఐఖ్యవేధిక పోరాట కార్యాచరణ రూపొందించదని ఈ నేపథ్యంలోనే, జులై 7వ తేదీ వరకు దశలవారీగా పోరాటం నిర్వహిస్తునన్నామన్నారు. అందులో భాగంగా సోమవారం అన్నిజిల్లా కలక్టరేట్ల వద్ద మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. న్యాయమైన డిమాండ్స్ సాధనకోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ల ఐఖ్య వేదిక చేస్తున్న ఉద్యమ కార్యాచరణ కార్యక్రమాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్, కష్ణా యూనిట్ పక్షాన సంపూర్ణ ప్రకటిస్తున్నామని సహకార ఉద్యోగుల జిల్లా అద్యక్ష్యులు డి విజయకుమార్ తెలిపారు. ఈ ధర్నాలో రాష్ట్ర ఉపాద్యక్షులు జవ్వావుల, రామంజనేయులు, సహకార ఉద్యోగుల రాష్ట్ర ఉపాద్యాయ్యులు ఏ వి. హనుమం తరావు, పిఏసిఎస్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం నాగేశ్వరరావు ,జిల్లా అధ్యక్షులు తోటకష్ణ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహనరావు, ప్రధాన కార్యదర్శి వి రాశేశ్వరరావు, ఉమ్మడి కష్ణాజిల్లా అద్యక్షులు ఎస్ కొండల శర్మ బొల్లినేని రఘురామ తో పాటు పెద్ద ఎత్తున సహకార ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు.

## బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**ప్రజాశక్తి-గన్నవరం :** యాక్సెస్ టు జస్టిస్ కైలాష్ సత్యార్ధి చిల్డ్రన్ ఫౌండేషన్ వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గన్నవరం లో సోమవారం పిల్లలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం గురించి హెచ్ఎం ఎన్. రవీంద్రభారతి మాట్లాడుతూ బాలికలకు వివాహ వయస్సు 18 నిండి 19 సంవత్సరములు రావాలని, బాలురులకు వివాహ వయస్సు 21 నిండి 22 సంవత్సరములు రావాలని లేకపోతే మానసికంగానూ శారీరకంగానూ ఎదుగుదల లోపాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి కి చెందిన, బి. కుమారి, డి. ప్రశాంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

**ప్రజాశక్తి-బంటుమిల్లి :** ప్రపంచ మెకానిక్ దినోత్సవం సందర్భంగా యువ గణేష్ మోటర్ సైకిల్ మెకానికల్ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంను రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రారంభించారు. మండలంలో సుమారు 500 మంది పేషెంట్లు దాకా వచ్చి ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ తన్నేరు నాగేశ్వరావు, జడ్పిటిసి మలిశెట్టి వెంకటరమణ, తిరుమాని శ్రీనివాసరావు, రాజబాబు, సుజ్ఞానం పాల్గొన్నారు.

# ‘స్పందన’ అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) :** స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో డిఆర్ఓ ముడా విసి రాజ్యలక్ష్మి తో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి పలు ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.అనంతరం డిఆర్ఓ అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందన అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. స్పందన అర్జీల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయి, డిఈఓ తాహెరా సుల్తానా, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మీ దుర్గ, సర్వే రికార్డుల ఏడి గోపాలకష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. సత్యనారాయణ రాజు, ఏపీఎం. ఐ. పీ. పిడి విజయలక్ష్మి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక పత్రాలు అందజేత

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** వివిధ ప్రభుత్వ శాఖలలో విధులు నిర్వర్తించి మరణించిన ఉద్యోగుల వారసులకు జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సోమవారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో జిల్లా ఎస్పీ పి జాషువా, పామర్రు శాసనసభ్యులు కైలె అనిల్ కుమార్ లతో కలిసి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. మొత్తం 23 మందికి కలెక్టర్ కారుణ్య నియామక పత్రాలు అందజేయగా, 18 మంది జూనియర్ అసిస్టెంట్లుగా, ముగ్గురు ఆఫీస్ సబార్డినేట్లుగా, ఒకరిని స్వీపర్ గా మరొకరు హార్టికల్చర్ లో మాలిగా నియామకాలు పొందారు. జూనియర్ అసిస్టెంట్లుగా నియామకాలు పొందిన వారిలో 10 మంది రెవిన్యూ, ఇద్దరు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ, 5 మందిని వైద్య ఆరోగ్య శాఖ, ఒక్కరు ఇన్సూరెన్స్ అండ్ మెడికల్ శాఖకు కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ప్రభుత్వ సర్వీసులో చేరిన మీరందరూ అధికారులు అప్పగించిన విధులు సక్రమంగా ఎంతో నమ్మకంతో అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని కలెక్టర్ సూచించారు.

నియామకపత్రాలు అందిస్తున్న దృశ్యం

# సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

- ఎపి ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగ సంఘ నాయకుల స్పష్టీకరణ

**ప్రజాశక్తి-కలక్టరేట్,(కృష్ణా) :** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఎపి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే ఆగస్ట్ నుండి నిరవదిక సమ్మె చేపడతామని ఎపి ఎన్ హెచ్ ఎం ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిట్టూరి ప్రవీణ్ , గోపి కష్ణ లు స్పష్టం చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు చిట్టూరి ప్రవీణ్ , గోపి కష్ణ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్లో దాదాపు 22 వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తు న్నారని ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రజా సంకల్పయాత్రలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తానని, రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారని ,కాని ఆ హామీలు నేటికీ ఎన్ హెచ్ ఎం ,ఉద్యోగులకు అమలు చెయ్యలేదన్నారు. దీక్షకు సంఘభావం తెలిపిన సి ఐ టి యు జిల్లా నాయకులు బూర సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఉద్యోగులకు మినిమం టైంస్కేలు అమలు చేయాలని ఈలోగా జె ఏ సి ప్రతినిధులతో చర్చించి ఇచ్చిన జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు, నవంబర్ -2022 నుండి అరియర్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులును ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, అస్సాం, హర్యానా, ఒడిశా రాష్ట్రాలలో వలె నేరుగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఒకే కేడర్ - ఒకే జీతం అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు ఐచ్చిక, పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సి ఐ టి యు నాయకులు సి హెచ్ జయరావు సంఘీ భావం తెలిపిన ఈ ధర్నా లో సహాయ కార్యదర్శి ఎస్. నాగలక్ష్మి పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు.

## అన్ని పాఠశాలల్లో అల్లూరి జయంతి వేడుకలు నిర్వహించాలి : డిఇఒ

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** అల్లూరి సీతారామరాజు జయంతి ని పురస్కరించుకుని నేడు జిల్లాలోని అన్ని పాఠశాలలో అల్లూరి సీతారామరాజు జయంతి నిర్వహించాలని జిల్లా విద్యా శాఖాధికారి తాహెరా సుల్తానా తెలిపారు.కష్ణా జిల్లా లోగల అందరు ఉప విద్యా శాఖాధికారులకు, మండల విద్యా శాఖాధికారులు సీతారామరాజు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వర్తించి నివేదికను సమర్పించాలన్నారు.

## వెబ్‌సైట్‌లో ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా : డిఇఒ

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ఉమ్మడి కష్ణా జిల్లాలో ఖాళీగా వున్న గ్రేడ్ - 2 ప్రధానోపాధ్యాయులు పోస్టులను భర్తీ చేయుటకు సంబంధించి జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్స్ (యస్.ఏ) సీనియారిటీ జాబితా ను https://deoksn.weebly.com వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా తెలిపారు.అలాగే ఉమ్మడి కష్ణా జిల్లా నందలి అందరు ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖదికరులకు పంపామన్నారు. కావున సదరు సీనియారిటీ జాబితాలో స్కూల్ అసిస్టెంట్స్ (యస్.ఏ) లు అందరు మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లావిద్యాశాఖాధికారి వారి కార్యాలయం మీటింగ్ హాల్ లో నిర్వహించే కౌన్సిలింగ్ కు హాజరుకావాలని కోరారు.

## డిజిటల్ టెక్నాలజీపై ఉపాధ్యాయులకు శిక్షణ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ మీద ప్రభుత్వ ప్రాథమికొన్నత మరియు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం ప్రారంభించినట్లు ఎంఈఓ 2 జి గోపాల రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ఎడ్యుకేషన్ ఇంట్రాక్టివ్ టెక్నాలజీపై పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుడు రెండు రోజులు చొప్పున ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కేంద్రాల్లో నాగాయలంక, గూడూరు మరియు గుడివాడ మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు 536 మంది పాల్గొంటారని తెలిపారు. ఉదయం 930 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈనెల 15 వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, మాస్టర్ ట్రైనర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు టి బాలకష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఏ రమేష్‌బాబు

## ‘అమ్మఒడి’తో విద్యార్థులకు మేలు : ఎంఎల్ఎ

**ప్రజాశక్తి-చల్లపల్లి :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల బతుకుల్లో విద్యా వెలుగులు నింపుతున్నారని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక యార్ల శివరాం ప్రసాద్ జూనియర్ కళాశాల సోమవారం జగనన్న అమ్మ ఒడి సభ నిర్వహించారు. పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లుల ఎకౌంట్లో అమ్మ ఒడి పథకం ద్వారా డబ్బులు వేసినట్లు ఆయన తెలిపారు . మండలంలో 3,717 మంది విద్యార్థులు అమ్మ ఒడి పథకానికి అర్హులని తెలిపారు. మండలంలో అమ్మబడి పథకం సాధించిన విద్యార్థులక రూ.5,57,55,000లు లబ్ది చెక్కును ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు - నేడు కార్యక్రమం ద్వారా అభివద్ధి చేసి ఇంగ్లీష్ మీడియం బోధన ఏర్పాటు చేయటంతో ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఫలితాలు లభిస్తున్నాయన్నారు. ఎంఈఓ పి. వెంకటేశ్వర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ కే గోపాలకష్ణ, ఎంపీడీవో చిన్న రాట్నాలు, సర్పంచులు పైడిపాము లకష్ణకుమారి, వల్లూరి ఉమా, మాతంగి రమ్య పాల్గొన్నారు.

## రెండో ఫ్లైఓవర్ నిర్మించాలని వినతి

**ప్రజాశక్తి - విజయవాడ :** సింగ్ నగర్ వద్ద రైల్వే ట్రాక్పై రెండవ ఫ్లై ఓవర్ నిర్మాణానికి, వాంబే కాలనీ వద్ద రైల్వే ట్రాక్ క్రింద 10 మీటర్ల వెడల్పుగల సబ్ వే నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంనుండి ప్రతిపాదనలు పంపేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ సింగ్ నగర్ రెండవ ఫ్లై ఓవర్ సాధన కమిటీ జిల్లా కలెక్టర్ గారిని కోరింది. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సింగ్ నగర్ రెండవ ఫ్లై ఓవర్ సాధన కమిటీ కన్వీనర్ యం.వి.ఆంజనేయులు తోబాటుగా, వి. సాంబిరెడ్డి, వేదాంతం శ్రీనివాస్, వి. సుందరరామరాజు, కాశీ విశ్వేశ్వరరావు, యం. ఎన్ పాతడు, ఎ. పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

## సంతృప్తికర పరిష్కారాలను అందించండి : వీఎంసి కమిషనర్

**ప్రజాశక్తి - విజయవాడ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన 7 ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం-2, ఇంజనీరింగ్ విభాగం-5, అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) శ్రీమతి కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ఎ.డి.హెచ్ శ్రీనివాసు, మేనేజర్ బి.శ్రీనివాస్ రావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యాలయాలలో జోనల్ కమిషనర్లు స్పందన కార్యక్రమం నిర్వహించారు.

## నేడు ఇంటర్వ్యూలు

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరపాలక సంస్థ పరిధిలో 18వ దశ 173 వార్డ్ వాలంటీర్ల అభ్యర్థుల ఎంపికకు మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వీఎంసి కమిషనర్ తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం, సర్కిల్-3 పటమటలో ఆయా వార్డులకు సంభందించిన అభ్యర్థులు తమకు కేటాంచిన కేంద్రంలో మౌఖిక పరీక్షకు అన్ని సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు. వివరాలకు స్పెషల్ ఆఫీసర్ (వార్డ్ సెక్రటరియట్స్) లేదా వార్డు సెక్రెటేరియట్ స్పెషల్ సెల్, విజయవాడ నగరపాలక సంస్థ, ఫోన్ నెం.8185933187 కు సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్‌లో దాదాపు 80లక్షల రూపాయల గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో పాతగుడ్ల బజార్, నిమ్మల బజార్, కొట్టు సుబ్బారావు వీధి నందు చేపట్టిన సీసీ రోడ్డు,అండర్ గ్రౌండ్ డ్రైన్ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో వీఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు.

## సిద్ధార్థ ఆవరణలో గురుపూజోత్సవం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :**

పిబి సిద్ధార్థ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యాన నిత్యవ్యాయామ సాధన గ్రూపు వారు కళాశాల ఆవరణలో సోమవారం గురుపూజోత్సవం నిర్వహించారు. సప్తగిరి కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ జె.ప్రభాకరరావు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సభ్యులు సి.గోపాలరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు జె.వి.శ్రీనివాసరావు, మురళీమోహన్, డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు.

## వెలంపల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక బ్రాహ్మణ వీధిలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు ఇంటి వద్ద సోమవారం నాడు నియోజకవర్గంలో పలువురికి ఆర్థిక సహాయం చేశారు.ఫౌండేషన్ చైర్మేన్ అయిన వెలంపల్లి కుమార్తె సాయి అశ్విత చేతుల మీదగా 46వ డివిజన్ కు చెందిన వి రాము అనే వ్యక్తి తన జీవన ఆధారం కోసం ఒక జ్యూస్ స్టాల్ ను అందించారు.44వ డివిజన్ లో వున్న శివ నాగేంద్ర స్వామీ దేవస్థాన నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళం అందించారు.55 వ డివిజన్ కి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న కనక రమేష్ అనే వ్యక్తికి మెడిసిన్స్ నిమిత్తం 15వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా అశ్విత మాట్లాడుతూ నాన్నగారి ఆశయాలకు అనుగుణంగా ఫౌండేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో మాజీ మంత్రి వెలంపల్లి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో పలుచోట్ల వున్న సాయి బాబా మందిరాలలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమలలో మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని బాబాకు పూజ కార్యక్రమం నిర్వహించారు. బాబా ఆశీస్సులు పొందారు

## 'జగనన్న సురక్ష'లో మాజీ మంత్రి

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 37,38 డివిజన్ లలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులకు సంబంధిత ధృవీకరణ పత్రాలను అందించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు ఈ క్యాంప్ వద్ద వుండి ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 11రకాల ధృవీకరణ పత్రాలు ఇస్తామని తెలిపారు.

## పెట్రోలు బంకులో ప్రమాదం

**ప్రజాశక్తి - భవానీపురం :** గొల్లపూడి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో ఫ్యూటిలో పెను ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో పరుగులు తీశారు. ఎలక్ట్రికల్స్ షార్ట్ సర్క్యూట్‌తో కెపాసిటర్ పేలి మంటలు అంటుకోవడంతో బంక్ మేనేజర్ తో పాటు సిబ్బంది చాకచక్యంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. మరోపక్క సిబ్బంది అప్రమత్తమై వినియోగదారులను వెంటనే అక్కడినుండి బయటకు పంపారు.

## సిఐటియు మహాధర్నా పోస్టరు ఆవిష్కరణ

**ప్రజాశక్తి - తిరువూరు :** ఈనెల 10 11 తేదీల్లో 36 గంటలు మహాధర్నాన్ని జయప్రదం చేయాలని కోరుతూ తిరువూరు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్లు ఆవిష్కరించారు. సిఐటియు ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని ప్రధానంగా ఐసిడిఎస్ పరిరక్షణ కోసం ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని ముఖ్యమంత్రి హామీ ప్రకారం అంగన్వాడీలకు తెలంగాణ కంటే అదనంగా వేతనం పెంచాలని ఈ ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ యూనియన్ కార్యదర్శి నాగమణి, సెక్టార్ యూనియన్ నాయకులు శ్రీలక్ష్మి, తిరువూరు ప్రాజెక్టు టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## మంచినీటి సమస్య పరిష్కారానికి వినతి

**ప్రజాశక్తి - విజయవాడ :** విజయవాడ నగరపాలక సంస్థ 49 50 54 55 డివిజన్లో మంచినీటి సమస్య పరిష్కరించాలని మాజీ సిపిఎం కార్పొరేటర్, ఐద్వా నాయకురాలు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.

## ధృవపత్రాలు అందజేత

**ప్రజాశక్తి - విజయవాడ :** జగనన్న సురక్ష కార్యక్రమం సోమవరం 25వ డివిజన్ 96 సచివాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అర్హులకు వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సీ మల్లాది విష్ణు, స్థానిక కార్పొరేటర్ బంకా శకుంతల భాస్కర్, సచివాలయం సిబ్బంది, కన్వీనర్, వాలంటీర్లు, కార్పొరేషన్ సిబ్బంది. వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'తూర్పు'లో సర్టిఫికెట్లు అందజేత

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వంద శాతం సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందాలనే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని అమలు చేస్తోందని వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి దేవినేని అవినాష్, అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ సత్యవతి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పేర్కొన్నారు. సోమవారం ఇఎస్ఐ హాస్పిటల్ రోడ్, అవంతి గవర్నమెంట్ స్కూల్‌లో 11,12,13,14,23 సచివాలయలు, నాక్ పక్క రోడ్, 6వ సచివాలయం పార్క్‌లో 6, 7, 8, 9, 10 సచివాలయల ప్రజలకు 855 సర్టిఫికెట్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంలో అవినాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవల్లిక, కో ఆప్షన్ మెంబెర్ ముసునూరి సుబ్బారావు, ఇంచార్జ్ గల్లా పద్మావతి, జోనల్ కమిషనర్-3 కృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కమిషనర్‌కు వినతి

**ప్రజాశక్తి - విజయవాడ :** '50 డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కరించాలని, అలాగే పెండింగ్ పనులు పూర్తి చేయాలని సిపిఎం ఫ్లోర్ లీడర్ బి సత్యబాబు విజ్ఞప్తి చేశారు. 50 డివిజన్ నందు అప్పలస్వామి వీధి, బంకా కామరాజు వీధి ,జడ పాపయ్య వీధి ,తేత్రా స్వామి పిల్లె వీధి, బెజ్జాడ మేడ సందు తదితర వీధుల్లో వారం రోజుల నుండి వాటర్ సప్లై సక్రమంగా సరిపడినంతగా రాకపోవడం, పొల్యూషన్ వాటర్ ఎర్ర రంగు వాటర్ సరఫరా అవుతుందని పేర్కొన్నారు. దీనివలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ నగరపాల సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. అలాగే డివిజన్లో పెండింగ్ పనులు మంజూరయ్యాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని మరో వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ వెంటనే తగు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ముసాయిదా జాబితా ప్రదర్శన

**ప్రజాశక్తి - విజయవాడ :** ఎన్.టి.ఆర్ జిల్లాలో ఖరీఫ్ 2022 సీజనులో విత్తిన వరి పంటకు డా. వై యస్ ఆర్ ఉచిత పంటల బీమా - ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద దిగుబడి ఆధారంగా పరిహారం పొందేందుకు అర్హులైన రైతుల ముసాయిదా జాబితాలను సామాజిక తనిఖీ నిమిత్తం ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ ( 1 మరియు 2), మూలపాడు 1, కంచికచర్ల మండలం పరిటాల 1 రైతు భరోసా కేంద్రాలలోనూ ప్రదర్శించినట్లు జిల్లా వ్యవసాయ ధికారి సాకా నాగ మణెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.


**IN THE COURT OF HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE cum VI ADDL.METROPOLITAN MAGISTRATE, Madchal Malkajgiri District., at L B NAGAR**

**O.S. No.864 of 2022**

BETWEEN:
Ahmed Mohiuddin, S/o.Ghouse Mohiuddin
.. PLAINTIFF
AND
Smt. Bandi Swapna & Others
.. DEFENDANTS

**NOTICE**

To,
1) R. Karuna, W/o.Lakshmipathi Rao, (Defendant No.5) R/o.59-1-18, Rama chandra Nagar, Vijayawada - 520 008.
2). P. Aruna, W/o.Dwijendra Babu, (Defendant No.6) R/o. H.No.8-57, Near Venkateswara takies, Vuyyuru, Krishna Dist.,- 521 165.

Take notice that the Plaintiff has field the above Suit against you & Others declare that the Plaintiff is Owner and Possessor of the Suit Schedule Property of. 200.00 sq. Yds., (167. sq. Mtrs.,) bearing plot No.42-D, in partly Sy. Nos.33/10 and part of 33/11 situated at Chengicherla Village & Grampanchayat, Ghatkesar (M), R.R. District. (Presently comes under Boduppal Muncipal Corporation, Madchal Malkajgiri Dist.,) The above Suit is posted for your apperence on **25-07-2023** at 10-30 am., if you are interested to contest the matter, you may appear by person or through Counsel, failing which you may be declares ex-parte and matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)

Hyderabad,
28-06-2023.

**K N SWAMY,**
**Counsel for Plaintiff**
**Cell No.94401 51002**
**Do.6-4-47214, Krishna Nagar Colony, Axis Bank Lane, Opp. Gandhi Hospital, Secunderabad -500 080**


## ఎస్సీ ఎస్టీల పై దాడులు జరగకుండా నియంత్రించాలి : జిల్లా కలెక్టర్

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** జిల్లాలో ఎస్సీ ఎస్టీలపై దాడులు జరగకుండా నియంత్రించాలని, బాధితులకు సకాలంలో నష్టపరిహారం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారి పి జాషువా పామర్రు శాసనసభ్యులు కైలె అనిల్ కుమార్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల పై దాడులు జరగకుండా గట్టి నిఘ ఉంచి నియంత్రించాలని బాధితులకు సకాలంలో నష్టపరిహారం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీలు, ఎస్టీల పై దాడులకు సంబంధించి జరిగే కేసులు నమోదైన వెంటనే నంబర్లు కేటాయించాలని ఎఫ్ఐఆర్ ప్రతులను, చార్జి షీటు దాఖలు చేసిన తర్వాత వాటికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు జిల్లా రెవెన్యూ అధికారికి సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులకు పంపాలన్నారు. ఆ విధంగా పంపడం వలన బాధితులకు సకాలంలో నిబంధనల ప్రకారం నష్టపరిహారం చెల్లించేందుకు వీలు కలుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ లో సభ్యుల నియామకం త్వరగా చేపట్టాలన్నారు. కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.


**మహారాజశ్రీ విజయవాడ రెండవ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఐ.పి. 17/2023**

పల్లపోతు నాగేశ్వరరావు మరియు ఇతరులు
... పిటీషనర్లు
మరియు
గోరిపాత అప్పారావు మరియు ఇతరులు
.. రెస్పాండెంట్లు

ఇందుమూలముగా మహారాజశ్రీ పై కోర్టువారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా పై కేసును రెస్పాండెంట్-1 అనగా గోరిపాత అప్పారావు హాజరు కొరకు ది.05-07-2023 నాటికి వాయిదా వేసినారు. కావున సదరు పైన తెలిపిన గోరిపాత అప్పారావు ది. 05-07-2023 కోర్టుకు హాజరు కావల్సినదిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది. హాజరు కాని యెడల రెస్పాండెంట్-1 అయిన గోరిపాత అప్పారావుకు వ్యతిరేకంగా తీర్మానించెదరు.
వాయిదాతేదీ: 05-07-2023
ఉదయం 10-30 గం.లకు

ఇట్లు
**కిరణ్‌బాబు తగరం, న్యాయవాది,**
**జి2, శ్రీ అపార్ట్‌మెంట్**
**ఐ.టి.ఐ. కాలేజీ ఎదురు,**
**ఎల్ఐసి కాలనీ, విజయవాడ-8.**
**సెల్ : 6300114939**



**మహారాజశ్రీ గుడివాడ XI వ అదనపు జిల్లా కోర్టు కృష్ణాజిల్లా, గుడివాడ**
**I.A. No. 308/2019 in A.S. No. 31/2012**

Between
కొమ్మినేని మధుసూదనరావు, మరిఒకరు... పిటీషనర్లు
మరియు
కొమ్మినేని వెంకటరమణ మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు

**R3 :** K.Sutharavamma W/o Ramachandra Rao, Hindu, Aged 61 years, D.No. 2-89, Purushottapatnam, Gannavaram Mandal.

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటు నెం.3కి నోటీసు పేపరు ప్రకటన ద్వారా అమలు పరచుటకు పై నెంబరు పిటీషన్‌ను ది. 6-7-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో 3వ రెస్పాండెంటు స్వయంగా గానీ, మీ అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పై నెంబరుగల పిటీషను రెస్పాండెంటు నెం.3 పరోక్షమందు వారికి వ్యతిరేకంగా తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయటం అయినది.
(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

గుడివాడ
ది.01-06-2023

**ఎస్.వి.పాండురంగారావు, బి.కాం.,బి.ఎల్., అడ్వకేట్,**
**డోర్ నెం. 13/144కి, జగన్నాధపురం, గుడివాడ.**
**ఫోన్ : 08674 - 242789**

అర్హులకు పథకాలు అందించడమే

# 'జగనన్న సురక్ష' లక్ష్యం : కలెక్టర్

**ప్రజాశక్తి- ఉయ్యూరు/తోట్లవల్లూరు** : అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమం, సేవలు అందలేదనే పరిస్థితి ఉండరాదనే లక్ష్యంతో సీఎం జగన్ "జగనన్న సురక్ష" ను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిందని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, పెనమలూరు, పామర్రు నియోజక వర్గాలలో ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కైలే అనిల్ కుమార్ లతో కలిసి పెనమలూరు మండలంలోని పెదపులిపాకలో 224, ఉయ్యూరు మండలం ఆకునూరులో 247, తోట్లవల్లూరు మండలం గరికపర్రులో 207, పామర్రు మండలం జుజ్జువరం గ్రామంలో 361 మంది ప్రజలు వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకోగా జగనన్న సురక్ష కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వారందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే లక్ష్యంగా సచివాలయాల పరిధిలో నెల రోజులపాటు జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందుగా వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా తెలుసుకొని, సచివాలయాల్లో తెలిపి పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. అనంతరం పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి ఉయ్యూరు మండలం ఆకునూరు గ్రామంలో మాట్లాడుతూ గ్రామంలో దళితులు స్మశాన భూమికి ఎంతోకాలంగా ఇబ్బంది పడుతున్నారని, అలాగే అక్కడికి వెళ్ళేందుకు వీలుగా ఒక రహదారిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పెదపులిపాక గ్రామ సర్పంచ్ గుంటూరు శ్రీనివాస్ చౌదరి, ఆకునూరు గ్రామ సర్పంచ్ వసంత కుమార్, గరికిపర్రు సర్పంచ్ వీరంకి రమాదేవి, కొమ్మూరి గ్రామ సర్పంచ్ బొమ్మరెడ్డి వెంకటేశ్వరరావు, జుజ్జువరపు గ్రామ సర్పంచ్ పుట్టి పున్నమ్మ, ఉయ్యూరు, పామర్రు జడ్పిటిసి కూనపురెడ్డి స్వరూపారాణి, ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థి మృతి

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** ఆత్మహత్యకు ప్రయత్నించిన ఓ ఇంటర్మీడియట్ విద్యార్థి సోమవారం మతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక నోబుల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుకున్న కోన అజయ్ (17) ఇంటర్ సెకండియర్ ఫెయిల్ అయ్యాడు. దాంతో గత నెల 26వ తేదీన ఎలుకలు మందు సేవించి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి పరిస్థితి విషమంగా మారడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటి నుండి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అజయ్ మతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిం చనున్నట్లు బందరు రూరల్ పోలీసులు తెలిపారు.

## సర్పంచ్‌కు అర్ధరాత్రి నోటీసులు

**ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంటసాల మండలం మల్లాయి చిట్టూరు గ్రామ సర్పంచ్ ఆవుల రేవతికి పోలీసులు ఆదివారం అర్ధరాత్రి నోటీసులు అందించారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ వారు సోమవారం తలపెట్టిన కమిషనర్, పంచాయితీరాజ్ కార్యాలయం, తాడేపల్లి ముట్టడి కార్యక్రమానికి ఏ విధమైన అనుమతి లేదని,అనుమతి లేని కార్యక్రమంలో పాల్గొనరాదని, దానిని ఉల్లంఘించినచో పోలీస్ వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు భాద్యులు అగుదురని తెలిపి నోటీసులు అందించారు.

## రాయపూడి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** జనసేన ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి న్యాయవాది రాయపూడి వేణుగోపాలరావు కుటుంబాన్ని పలువురు ప్రముఖులు సోమవారం పరామర్శించారు. అన్నపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ప్రముఖ న్యాయవాది ఆకుల వెంకటరామయ్య, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు, ఎస్ శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు ఆంజనేయులు, రిటైర్డ్ ఆర్ ఐ శివరామకష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుడువాక శేషుబాబులు, రాయపూడి ఇంటికి వెళ్లి వారి తల్లి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**ప్రజాశక్తి-గుడివాడ :** పట్టణంలో శ్రీ సాయిబాబా దేవాలయాల్లో గురు పౌర్ణమి అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం తెల్లవారుజాము నుండి బాబా వారికి వేద పండితులు విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పెద్దఎరుక పాడులోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానంలో నిర్వహించిన వేడుకల్లో వేదపండితులు గురుపౌర్ణమి విశిష్టతను, భక్తులకు వివరించారు. **ప్రజాశక్తి-కోడూరు** : కోడూరులోని శ్రీ షిరిడి సాయి దివ్య జ్ఞానధ్యాన మందిరం నందు సోమవారం గురుపౌర్ణమి పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాయినాధుని మూలవిరాట్ కు భక్తులచే పంచామత అభిషేకం, గోక్షీరాభిషేకం ,మహిళలచే విష్ణు సహస్రనామం పారాయణ నిర్వహించారు. అనంతరం మూడువేల మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ చైర్మన్ రేపల్లే (రఘు) వెంకటనారాయణ ఏర్పాట్లను పరిరక్షించగా ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం 6గంటలకు సాయి నాధుని పాధుకలు పల్లకిలో ఉంచి కోడూరు గ్రామ పురవీధులలో పల్లకి ఉత్సవం నిర్వహించారు. **ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వమండలం పెదముత్తేవి శ్రీకష్ణాశ్రమంలో మమ్ముట్టిన మహా పీఠాధిపతులు సీతారాం దంపతులుకు భక్తులు వివిధ రకాల పుష్పాలతో పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అలాగే మండలంలోని పెదపూడి, మంత్రి పాలెం, కోసూరు, మొవ్వ, నరసంపాలెం లలో గల షిరిడి సాయిబాబా మందిరాల్లో గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించారు .**ప్రజాశక్తి-ఘంటసాల** : ఘంట సాల మండల పరిషత్ కార్యాలయంలో గురుపౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాంగణంలోని గౌతమ బుద్ధుని విగ్రహానికి ఎంపీడీఓ కె.వెంకట సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ పరిపాలన అధికారి కె.శ్రీనివాస్ చంద్, సీనియర్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ యం.శివాజీ పాల్గొన్నారు.

ప్రముఖ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న ఘంటసాల బౌద్ధ స్తూపం వద్ద 'ధర్మ చక్ర పరివర్తనా దినం' అనగా బుద్ధుడు జ్ఞానోపదేశం పొంది 5 గురు శిష్యులకు తొలి ధర్మోపదేశం ఇచ్చిన రోజు సందర్భంగా సోమవారం ఘంటసాల బౌద్ధ స్తూపం వద్ద బౌద్ధ గురువు బంతిజీ బాల బాలికలకు ధర్మోపదేశం చేసారు. కృష్ణాజిల్లాపరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ , గొర్రెపాటి ట్రస్ట్ నిర్వాహకులు గొర్రెపాటి చంద్రశేఖరావు, చుండూరి ప్రసాద్, ఘంటసాల హై స్కూల్ డ్రిల్ మాస్టర్ పిచ్చేశ్వరావు, గణేష్, గోపాలకష్ణ (మ్యూజియం స్టాఫ్) పలువురు పాల్గొన్నారు.



## జీవితానికి సార్థకతనిచ్చేది గురువులే : కొల్లు

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** తల్లితండ్రులు మనకు జన్మనిస్తే, జ్ఞాన భిక్షతో పునర్జన్మ నిచ్చి జీవితానికి సార్ధకతనిచ్చేది గురువులని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, కొల్లు రవీంద్ర అన్నారు. గురు పూర్ణిమ సందర్భంగా సోమవారం నియోజకవర్గం టిడిపి పార్టీ కార్యాలయంలో కూచిపూడి నాట్యాచార్యులు, యేలేశ్వరపు పూర్ణచంద్రరావు, యోగ మాస్టరులు, మద్దాల చింతయ్య, శీలం రాజేష్, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు, నటరాజ్ లను మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ గురువులకు గురువు అయిన వేద వ్యాసుని జన్మదినం ను గురు పూర్ణిమ గా జరుపుకుంటున్నమన్నారు.గురు పూర్ణిమ సందర్భంగా గురువులను సత్కరించుకోవడం అనాదిగా వస్తున్న సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, కార్పోరేటర్, చిత్తజల్లు నాగరాము, పార్టీ నగర అధ్యక్షుడు, ఎండి ఇలియాస్ పాషా, కష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి.వి ఫణి కుమార్, మరియు గోకుల్ శివ, చిన్నం శివనాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : బైక్ మెకానిక్కులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు కష్ణా జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ అన్నారు. ప్రపంచ టూ వీలర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో సిఐటియు మండల కార్యదర్శి సజ్జ బాలగంగాధర్ మాట్లాడుతూ బైక్ మెకానిక్ లకు గుర్తింపు కార్డులు ఇచ్చి కార్మికుల్ని ఆదుకోవాలని అన్నారు. సంక్షేమ బోర్డు ద్వారా బైక్ మెకానిక్ లకు సంక్షేమ ఫలాలు అందించాలని కోరారు. 55 సంవత్సరాల వారికి పెన్షన్ మంజూరు చేయాలని. అలాగే కార్మికుల సంఖ్య పెరగడంతో పట్నంలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఉయ్యూరు తాసిల్దారు వారికి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ వర్కర్స్ యూనియన్ నాయకులు జిల్లా నాయకులు మహమ్మద్ బాషా, ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం అధ్యక్షులు జగన్నాధరావు కోశాధికారి మురళి పాల్గొన్నారు. **ప్రజాశక్తి.చల్లపల్లి :** టూ వీలర్స్ మెకానిక్ లకు కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ టు వీలర్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మెకానిక్ డే సందర్భంగా ఆటోనగర్ నుండి బయలుదేరి బందర్ రోడ్, ఆర్యవైశ్య బజార్ మీదుగా విజయవాడ రోడ్ లోని తాలూకా కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కే గోపాలకష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ పి వి ఆర్ గౌరవ అధ్యక్షులు మమ్మనేని రాజ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ టూ వీలర్ వర్కర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ నభి గౌరీ, కొల్లూరి ప్రేమ చంద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కొండలమ్మ దేవస్థానంలో హోమం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద సోమవారం ఆషాడ మాస పౌర్ణమి సందర్భంగా చండీ హెూమం నిర్వహించినట్లు ఆలయ కార్యవాహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ వైయస్సార్ పార్టీ అధికార ప్రతినిధి దుక్కిపాటి శశి భూషణ్, ఆలయ చైర్మన్ శేషం గోపి దంపతులు, ధర్మకర్త మండలి సభ్యులు పామర్తి వెంకటస్వామి దంపతులు, కొమ్మనబోయిన రవిశంకర్ దంపతులు, బాడిగ లీలా సౌజన్య భక్తులు పాల్గొన్నారు

# పులిగడ్డ ఆక్విడెక్ట్‌కు మరమ్మతులు చేపట్టాలి : టిడిపి

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** దివిసీమ మునగడకు ప్రాణదానమైన పులిగడ్డ పులిగడ్డ ఆక్విడక్ట్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని టిడిపి నాయకులు బందం డిమాండ్ చేశారు. సోమవారం వారు ఆక్విడెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన ఒక్క రూపాయి రిపేర్ వర్క్ చేయించ లేదని తెలిపారు. ఆక్విడెక్ట్ రిపేర్లు నిమిత్తం రూ 45 లక్షల రూపాయలు మంజూరు అయితే ఇప్పటివరకు ఎందుకు చేయించలేదని ప్రశ్నించారు. ఆక్విడెక్టు లో పారుతున్న నీళ్లు గోడలకు పగుళ్లు వచ్చి లీక్ అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నార.ు 1936వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం ఆక్విడెక్టు నిర్మించిందని దాని ద్వారా రహదారి మార్గం దివిసీమ ప్రజలకు సాగునీరు సాగునీరు అందిస్తున్నది అన్నారు. 1977లో మాజీ మంత్రి, కీర్తిశేషులు మండలి వెంకటకష్ణారావు దివిసీమ ప్రజలకు సాగునీటి కోసం మరో నీటి తోటి నిర్మించారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు దాని ద్వారా దివిసీమ ప్రాంత ప్రజలకు పుష్కలమైన సాగునీరు తాగునీరు అందిస్తున్నారని, ప్రతి ఏడాది ప్రకతి వైపరీత్యాలు వస్తున్నాయి అని కష్ణా నదికి ఉదతంగా వరదలు వచ్చినప్పుడు ఆకివీడెక్టు మీదుగా వారం రోజులు పాటు నీరు ప్రవహించేది అన్నారు. అందువల్ల ఆక్విడెక్ట్ దెబ్బ తినకుండా సకాలంలో పనులు చేయించి దివిసీమ ప్రజల మనుగడ కాపాడాలని అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టి బాబు, బండే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు, మండలి రామ్మోహన్రావు, బచ్చు రఘునాథ్, వర్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పులిగడ్డ ఆక్విడెక్ట్‌ను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

# రైతుబజార్లలో రూ.50కే కిలో టమాటా

**ప్రజాశక్తి-కంచికచర్ల**

కంచికచర్ల రైతు బజార్‌లో సబ్సిడీపై వినియోగదారులకు టమాటా అందజేశారు. బహిరంగ మార్కెట్‌లో కిలో టమాటా రూ.100కు చేరడంతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వం సబ్సిడీపై రైతుబజార్ ద్వారా టమాటా విక్రయించేందుకు చర్యలు తీసుకుంది. సోమవారం కంచికచర్ల రైతుబజార్‌లో సబ్సిడీపై కిలో టమాటా రూ.50కు విక్రయించినట్లు అందజేశారు. రూపాయలకు.టమాటా విక్రయాలు జరిపారు. కంచికచర్ల రైతు బజార్ లో టన్ను టమాటాను కిలో 50 రూపాయలకు చొప్పున వినియోగదారులకు విక్రయించినట్లు రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ అజేయ్‌కుమార్ తెలిపారు. ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా టమాటా విక్రయిస్తున్నట్లు తెలిపారు. **ప్రజాశక్తి-నందిగామ:** నందిగామలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, వైస్ చైర్మన్ నల్లమల్లి మురళి, 2వ వార్డు కౌన్సిలర్ తానూరి రాము వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు టమాట కౌంటర్‌లను ప్రారంభించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** వినియోగదారులకు ఊరట కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై కిలో రూ.50 ప్రకారం వినియోగదారులకు టమాటాలను పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. స్థానిక రైతు బజార్‌లో సబ్సిడీపై టమాటా అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, కౌన్సిలర్ తన్నీరు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో టమాటాలను అందజేస్తున్న ఉదయభాను

## నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు ఎన్‌హెచ్‌ఎం జెఎసి నాయకులు తురక రత్నరాజు, గోవర్ధన్ రాజులు వినతపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గతంలో హామిఇచ్చారని ఆ విధంగా అమలు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాలలో వలే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, అప్పటివరకు జివో నెంబర్ 60 ప్రకారం జీతాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు ట్రాన్స్‌ఫర్‌లు కూడా కల్పించాలని, హెచ్.ఆర్. పాలసీని అమలు చేయాలని, ఒకే క్యాడర్‌కి ఒకే శాలరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని హామి ఇచ్చారని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఉద్యోగుల రాజశేఖర్, తనూజ్ కుమార్, శివ, షాలినీ, కృష్ణ మోహన్, లక్ష్మీ, అనూష,దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

## 'బాడీకేర్ కిడ్స్' సమ్మర్ కలెక్షన్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** పిల్లల కోసం బాడీకేర్ కిడ్స్ సమ్మర్ కలెక్షన్ ఆవిష్కరించినట్లు బాడీకేర్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ మిథున్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. మునుపటి సేకరణల నుంచి కాకుండా బాడీకేర్ కిడ్స్ కొత్త వేసవి సేకరణ మరింత విస్తతమైన రంగులు, జోడించిన క్యారెక్టర్ ప్రింట్లు, తాజా డిజైన్‌లను అందిస్తుందని పేర్కొన్నారు. ఇది 450 కంటే ఎక్కువ పంపిణీదారుల వద్ద, 19 వేల కంటే ఎక్కువ రిటైల్ స్టోర్‌లలో భారతదేశం అంతటా 20పైగా ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్‌లలో (ఈబీవో) అందుబాటులో ఉన్నాయన్నారు. పెప్పా పిగ్, బేబీ షార్క్, డిస్నీ, హలో కిట్టి, కార్టూన్ నెట్‌వర్క్, మార్వెల్ నుంచి ప్రియమైన పాత్రలను కలిగి ఉన్న క్యారెక్టర్ ప్రింట్‌లతో సహా వివిధ ప్రింట్‌లతో కూడిన రంగురంగుల టీ-షర్టులు ఉన్నాయన్నారు. కొత్త సమ్మర్ కలెక్షన్‌లో బీచ్ మోటిఫ్‌లు, ట్రాపికల్ ప్రింట్లు, వైబ్రెంట్ ఫ్లోరల్ ప్యాట్రన్‌లు వేసవి కాలంతో చక్కగా ప్రతిధ్వనించే ఆరాధ్యమైన యానిమల్ గ్రాఫిక్స్ వంటి థీమ్‌లు మోటిఫ్‌లు కూడా ఉన్నాయని తెలిపారు. ఐస్ క్రీమ్ కోన్‌లు, సర్ఫ్‌బోర్డ్‌లు, సన్‌షైన్ వంటి ప్రసిద్ధ వేసవి కార్యకలాపాల ద్వారా ప్రేరణ పొందిన అంశాలు డిజైన్‌లకు వేసవి ఆకర్షణను జోడించి వాటిని ఆహ్లాదకరంగా మారుస్తాయని తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని ఇద్దరు మృతి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని గండ్రాయి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్ ఢీకొని తిరువూరు వ్యక్తులు మతి చెందారు. గండ్రాయి నుండి ద్విచక్ర వాహనంపై వస్తున్న అగ్రహారం గ్రామానికి చెందిన యాదాల ప్రవీణ్ (28), జగ్గయ్యపేటకు చెందిన పెరుమాళ్ళ యేసు (30) లను ట్రాక్టర్ డీ కొట్టడంతో అక్కడికక్కడే మతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని మృతదేహాలను సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గ్రామ సర్పంచ్ గృహ నిర్బంధం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** జిల్లా సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షుడు కసుకుర్తి శ్రీనివాసరావును సోమవారం పోలీసులు గహ నిర్బంధం చేశారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచ్‌ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లి కమిషనర్ పంచాయితీ రాజ్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో అయన్ను పోలీసులు ఇంటి వద్దే అడ్డుకున్నారు.

## ఐఐటి జెఇఇ అడ్వాన్స్ ఫలితాల్లో...
# ఫిట్జీ విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** ఇటీవల విడుదలైన ఐఐటి జెఇఇ అడ్వాన్స్ 2023 పరీక్షా ఫలితాలలో ' ఫిట్జీ ' విజయవాడ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ఫిట్జీ విజయవాడ బ్రాంచి మేనేజింగ్ పార్టనర్ పిన్నెపు రమేష్‌బాబు తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఫిట్జీ సంస్థ కార్యాలయంలో సోమవారం ఉదయం విజయం సాధించిన విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థి కారెడ్ల బాలాజీ ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 55వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బాలాజీకి 36 లక్షల రూపాయలు నగదు బహుమతిని ప్రకటించి అందచేసినట్లు తెలిపారు. కారెడ్ల బాలాజీ ఐఐటి ముంబాయిలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా తమ సంస్థ విద్యార్థులు ఐఐటిలో వందకుపైగా సీట్లు సాధిస్తున్నారన్నారు. తమ వద్ద చదివిన విద్యార్థులు మంచి ప్రయోజకులుగా ఉండాలనే ఉద్దేశంతో భవిష్యత్తులో మంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో తగిన విధంగా తమ సంస్థ ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఒక కోటి నుండి పది కోట్ల రూపాయల వరకు తగిన విధంగా ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ముంబాయిలో జరిగిన అంతర్జాతీయ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ ఓలంపియాడ్‌కు భారత దేశం తరపున ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారని అన్నారు. ఇందులో ఫిట్జీ విజయవాడ సంస్థ విద్యార్థి కోడూరి తేజేశ్వర్ కూడా ఉన్నాడని తెలిపారు. ఈసందర్భంగా తేజేశ్వర్‌ను కూడా అభినందించినట్లు తెలిపారు. ఆగస్టులో పోలండ్‌లో జరిగే అంతర్జాతీయ ఫైనల్ సెలక్షన్‌లో కూడా బంగారు పతకం సాధించాలని కోరారు.

## సోనీ మైక్రోఫోన్ విడుదల

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** ప్రొఫెషనల్ సౌండ్ ఇంజనీర్లు, సంగీత సృష్టికర్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కండెన్సర్ మైక్రోఫోన్‌ను సోనీ విడుదల చేసిందని సోనీ సెంటర్ ప్రతినిధి కె.ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హెడ్‌ఫోన్‌లు సౌండ్ క్వాలిటీని దీర్ఘకాలం ఉండే మన్నిక, విశ్వసనీయతతో మిళితం చేస్తాయన్నారు. సంపూర్ణమైన రియాలిటీ ఆడియో, హై రిజల్యూషన్ సామర్థ్యంతో కూడిన స్టీరియో సౌండ్ దీని ప్రత్యేకత అన్నారు. స్వర, వాయిస్ రికార్డింగ్, ఇన్‌స్ట్రుమెంటల్ రికార్డింగ్, వ్లాగింగ్, వెబ్ కాస్టింగ్, ఫోడ్ కాస్టింగ్ కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎక్కువగా యువతను ఆకట్టుకుంటుందని తెలిపారు.

## న్యూమాన్ హోమ్ స్టూడియో అకాడమీ ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** లెజెండరీ స్టూడియో స్పెషలిసల్టు న్యూమాన్ బెర్లిన్ ఆధ్వర్యంలో న్యూ మాన్ హోమ్ స్టూడియో అకాడమిని ప్రారంభిస్తున్నట్లు టీఏజీ వ్యవస్థాపకులు ఓంకార్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివరాలను తెలిపారు. ఈ స్టూడియో ద్వారా పలు సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేడు సెల్టోస్ కారు విడుదల

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** కియా మోటార్స్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన కొత్త సెల్టోస్ కారును విడుదల చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి రామ్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న కారు తయారీదారు కియా ఇండియా ఇటీవలే ప్రకటించిందన్నారు. కొత్తగా సెల్టోస్ తాజా డిజైన్, శ్రేణిలోనే మెరుగైన ఫీచర్స్‌ను కలిగిఉందని తెలిపారు. డిజైన్‌లో ఆటోమొబైల్ పరిశ్రమలోనే సెల్టోస్ బ్రాండ్ కొత్త విప్లవాన్ని ఆరంభించిందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను దగ్గరలోని కియా డీలర్ ద్వారా వివరాలను తెలుసుకోవచ్చుని తెలిపారు.

## నేడు కెడిసిసి ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో ఐదో తేదీ బుధవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం పది గంటలకు రైతు దినోత్సవ వేడుకలు జరపనున్నట్లు బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. నగరంలోని బ్యాంక్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని ప్రతి మండలం నుంచి ఉత్తమ రైతులను వ్యవసాయ శాఖ ద్వారా 54 మందిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదు పురస్కారం, మెమెంటో, సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, జోగి రమేష్, వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ యంవియస్ నాగిరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు పాల్గొంటారని తెలిపారు.

నాగేశ్వరరావు

# నిబంధనలకు అనుగుణంగానే కిడ్నీ మార్పిడి చికిత్స

## శరత్స్ ఇనిస్టిట్యూట్ అధినేత డాక్టర్ శరత్‌బాబు

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ:** తమ ఆసుపత్రిలో జరిగిన కిడ్నీ మార్పిడి చికిత్సకు సంబంధించి వచ్చిన ఆరోపణల్లో ఎటువంటి నిజమూ లేదని, నిబంధనలకు అనుగుణంగానే చికిత్సను నిర్వహించామని శరత్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ అధినేత, ప్రముఖ కిడ్నీ మార్పిడి చికిత్సా నిపుణులు జి.శరత్‌బాబు వెల్లడించారు. సోమవారం సూర్యారావుపేటలోని శరత్స్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా నిడమర్రుకు చెందిన యర్రంశెట్టి ఉదయ్‌కిరణ్‌కు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా చికిత్స పూర్తిచేశామని తెలిపారు. అవయవదానంలో ఎటువంటి ఆర్థిక లావాదేవీలకు తావుండదని, అవయవాల క్రయవిక్రయాలకు పాల్పడినవారు చట్టప్రకారం శిక్షార్హులని వెల్లడించారు. ఉదయ్‌కిరణ్ భార్య అనురాధ నుంచి కిడ్నీ దానమిస్తున్నట్లుగా అంగీకారపత్రం తీసుకున్నామని, ఆ పత్రంపై ఆమె తల్లి కూడా సాక్షి సంతకం చేశారని తెలిపారు. కిడ్నీ దాత, గ్రహీతలిరువురూ భార్యాభర్తలని నిర్ధారించేలా రెవెన్యూ, పోలీసు శాఖ వారిచ్చిన ధవపత్రాలను సమర్పించారని, అన్ని వివరాలను పరిశీలించిన తరువాతే కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించామన్నారు. తమ ఆసుపత్రి ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో హాస్పిటల్ చైర్మన్ జి.వెంకట్రావు, డాక్టర్ ఎన్.హరిప్రసాద్, డాక్టర్ సీహెచ్ దుర్గానాథ్, డాక్టర్ జి.ప్రశాంతి పాల్గొన్నారు.

## సర్వ విద్యలకు గురువే కేంద్ర బిందువు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు నేర్చుకునే ప్రతి అంశానికి గురువే కేంద్ర బిందువుగా ఉంటారని విద్యావేత్త నవీన్ అన్నారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని ఎనికేపాడులోని విజ్ఞాన విహార ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరికి మాతృమూర్తినే తొలి గురువుగా భావించాలని పేర్కొన్నారు. పెద్దలను గౌరవించడం, సమాజం పట్ల బాధ్యత వంటి విషయాలను నేర్పడంలో తల్లిదండ్రులే ముందుంటారన్నారు. ప్రముఖ నాట్యాచార్యులు జోస్యుల శ్రీరామచంద్రమూర్తి, అట్లూరి హరనాథబాబు, సిహెచ్.మంజుల విద్యార్థులకు గురు పౌర్ణమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉధ్యాయురాలు జి.సీతామహాలక్ష్మి, జి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.